బాధిత కుటుంబాలకు అరూరి రమేశ్ పరామర్శ

మృతుడి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే అరూరి

వర్ధన్నపేట, డిసెంబర్ 9 : వర్ధన్నపేటలో బాధిత కుటుంబాలను శనివారం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు అరూరి రమేశ్ పరామర్శించారు. నియోజక వర్గ కేంద్రంలోని 10వ వార్డులో ఇటీవల కొండేటి బాలయ్య, తుమ్మల బాబు మృతి చెందగా బాధితు కుటుంబాలను కలిసి, మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. వారికి ఆర్థికసాయం అందజేశారు. అలాగే, అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విశ్రాంత ఉపాధ్యాయుడు తుమ్మల ఎల్లయ్య, బొక్కల సుమలతను కూడా అరూరి పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగుర్ల వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్పర్సన్ ఆంగోత్ అరుణ, జడ్పీటీసీ మార్గం భిక్షపతి, కోమాండ్ల ఎలేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడిగా తాటికాయల నర్సయ్య

నియామక పత్రం అందుకుంటున్న నర్సయ్య

పర్వతగిరి, డిసెంబర్ 9 : తెలంగాణ అంబేద్కర్ సంఘం పర్వతగిరి మండల అధ్యక్షుడిగా తాటికాయల నర్సయ్యను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య శనివారం తెలిపారు. ఈ మేరకు నర్సయ్యకు నియామక పత్రం అందజేశారు. అనంతరం నర్సయ్య మాట్లాడుతూ సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనను నియమించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

మాట్లాడుతున్న ఎంపీపీ జక్కుల అనిత

గ్రామాల అభివృద్ధికి కృషిచేయాలి

భీమదేవరపల్లి, డిసెంబర్ 9 : గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఎంపీపీ జక్కుల అనిత కోరారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులతో సమన్వయంతో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు గ్రామాలను ప్రగతి బాట పట్టించారన్నారు. బిల్లులు ఆలస్యమైనప్పటికీ ప్రతి గ్రామంలో నర్సరీ, పల్లెప్రకృతివనం, డంపింగ్ యార్డు, రైతువేదిక, వైకుంఠధామం, క్రీడాప్రాంగణం తదితర పనులు త్వరగా పూర్తి చేసినట్లు తెలిపారు. సమావేశంలో జెడ్పీటీసీ వంగ రవి, ఎంపీడీవో భాస్కర్, వైఎస్ ఎంపీపీ మాడుగుల ఎజ్రా, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గూడెల్లి రాజిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మండల సురేందర్, కోఆప్షన్ సభ్యుడు షరీఫొద్దీన్ పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న సుంకరి ప్రశాంత్

దున్నపోతులతో వినూత్నంగా ర్యాలీ

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 9 : అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకుని జ్వాల అవినీతి వ్యతిరేక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకరి ప్రశాంత్ ఆధ్వర్యంలో శనివారం దున్నపోతులతో వినూత్నంగా ర్యాలీ నిర్వహించారు. వేయిస్తంభాల గుడి నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన ర్యాలీలో ప్రశాంత్ మాట్లాడుతూ లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీకి చిక్కిన ప్రభుత్వ ఉద్యోగులపై చర్యలు తీసుకోవడంలో తీవ్రమైన జాప్యం జరుగుతోందని ఆరోపించారు. కార్యక్రమంలో లోక్ సత్తా సంస్థ రాష్ట్ర సలహాదారులు ప్రొఫెసర్ పర్చ కోదండ రామారావు, ఎన్పీడీసీఎల్ అసిస్టెంట్ డైరెక్టర్ అశోక్‌కుమార్, ఎల్బీ కాలేజీ ఎన్‌సీసీ ఆఫీసర్ సదానందం, అచ్చే అమర్‌నాథ్, సుంకరి రాజు, ప్రకాశ్ పాల్గొన్నారు.

కిట్స్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

విద్యార్థినికి గోల్డ్‌మెడల్ అందజేస్తున్న అమర్‌నాథ్, చైర్మన్ కెప్టెన్ లక్ష్మీకాంతారావు

హసన్‌పర్తి, డిసెంబర్ 9 : ఎర్రగట్టు గుట్ట సమీపంలోని కిట్స్ కళాశాలలోని ప్లేపిట్స్‌లో 39, 40వ ఎన్యువల్ గ్రాడ్యుయేషన్ డేను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్‌కు చెందిన ఎల్‌టీఐ, మైండ్ ట్రీ కంపెనీ వైస్ ప్రెసిడెంట్, గ్లోబెల్ హెడ్ ఎంటర్ ప్రైజ్ క్లౌడ్ యాప్స్, సేల్స్ ఫోర్స్ అమర్‌నాథ్ జూలూరి, కేయూ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి హాజరయ్యారు. అకడమిక్ అండ్ కోకరికులర్ ఆక్టివిటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 28 మంది విద్యార్థులకు బంగారు పతకాలు, అకాడమీ మెరిట్ అవార్డులు, డిగ్రీలు అందజేశారు. ఈ సందర్భంగా అమర్‌నాథ్ జూలూరి మాట్లాడుతూ విద్యార్థులు విజయం సాధించడానికి విశ్వాసం, నమ్మకం, నిబద్ధత, కమ్యూనికేషన్, నిరంతర అభ్యాసం అవసరమన్నారు. కార్యక్రమంలో గవర్నింగ్ బాడీ చైర్మన్ కెప్టెన్ లక్ష్మీకాంతారావు, ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డి, కోశాధికారి నారాయణరెడ్డి, కమిటీ సభ్యులు హరీశ్, దేవీప్రసాద్, సత్యనారాయణరాజు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కోమల్‌రెడ్డి, రాజగోపాల్, పీఆర్‌వో ప్రభాకరాచారి పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

గురుకుల్‌లో ఎరుపు వర్ణ దినోత్సవం

హనుమకొండ : బాలసముద్రంలోని గురుకుల్ దస్కూల్‌లో శనివారం ఎరుపు వర్ణ దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఎర్ర రంగు దుస్తులు ధరించారు. హెచ్ఎం సారికారెడ్డి, అకడమిక్ అడ్వైజర్ కే జనార్దన్‌రెడ్డి, కరస్పాండెంట్ విజయ్‌కుమార్, శ్రీలతరెడ్డి, డైరెక్టర్ అనిల్‌కుమార్, దేవేందర్, డీ వెంకటేశ్వర్‌రావు, అరవింద్, కొమురయ్య పాల్గొన్నారు.

ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

హనుమకొండలోని కాంగ్రెస్ భవన్ వద్ద కేక్ కట్ చేస్తున్న నాయకులు

నమస్తేతెలంగాణ నెట్‌వర్క్ : జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. హనుమకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీస్‌లో సోనియాగాంధీ చిత్రపటానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ అజీజ్‌ఖాన్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ పాలాభిషేకం నిర్వహించి, కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. అలాగే, హంటర్ రోడ్డులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఆధ్వర్యంలో కూడా సోనియాగాంధీ చిత్రపటానికి పాలభిషేకం చేసి, కేక్ కట్ చేశారు. మడికొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ ఎడబోయిన ప్రభాకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. కాజీపేట చౌరస్తాలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్‌యాదవ్, విజయశ్రీ రజాలీలు పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ గేటు ముందు కాంగ్రెస్ పార్టీ 14వ డివిజన్ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ అడిగొప్పుల సాంబేశ్వర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పటాలు కాల్చారు. గ్రేటర్ 65 డివిజన్ పరిధి చింతగట్టులో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఏరుకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేశారు. ఐనవోలు మండలంలోని ఒంటిమాడిపల్లిలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గిరుక రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి జిల్లా నాయకులు ఎండీ రఫీ హాజరై కేక్ కట్ చేశారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఎల్కతుర్తి బస్టాండ్ కూడలిలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కమలాపూర్ మండలంలోని ఉప్పల్, కమలాపూర్, శనిగరం, గూడూరు, అంబాల, దేశరాజ్‌పల్లి తదితర గ్రామాల్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చరణ్ పటేల్, రాష్ట్ర ఓబీసీ కోఆర్డినేటర్ రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలయ్య పాల్గొన్నారు. వేలేరు మండల కేంద్రంలో జుర్రు సంపత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ వద్ద కేక్‌కట్ చేశారు. పర్వతగిరి మండల కేంద్రంతోపాటు కల్లెడలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్‌చేశారు. కల్లెడ పీఏసీఎస్ డైరెక్టర్ జూలపెల్లి గంగాధర్‌రావు, ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, మాజీ మార్కెట్ డైరెక్టర్ పిన్నింటి సునీల్‌రావు పాల్గొన్నారు. రాయపర్తి బస్టాండ్ ఆవరణలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చ రమేష్‌తో కలసి మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, ఈరెడ్డి నర్సింహారెడ్డి, ఏసీరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు.

'తపాలా ఉద్యోగుల సమస్యలపై చర్చించాలి'

ఎంపీ పసునూరి దయాకర్‌కు వినతి పత్రం అందజేస్తున్న తపాలా ఉద్యోగులు

హనుమకొండ, డిసెంబర్ 9 : గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలు, న్యాయమైన డిమాండ్లను పార్లమెంట్‌లో చర్చించాలని తపాలా ఉద్యోగులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం హనుమకొండ పోస్టల్ డివిజన్ గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం కార్యదర్శి బొద్దున వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. కమలేశ్‌చంద్ర జీడీఎస్ కమిటీ ఇచ్చిన అనుకూల సిఫార్సులను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని ఈ సందర్భంగా వారు ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

కాజీపేట, డిసెంబర్ 9 : రోడ్లపై వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కాజీపేట ట్రాఫిక్ సీఐ సుజాత సూచించారు. కాజీపేటలోని ముఖ్య కూడళ్లలో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం 'రహదారి భద్రత మనందరి బాధ్యత' అంశంపై అవగాహన కల్పించారు. హెల్మెట్, సీటు బెల్టు లేకుండా వాహనాలను నడుపుతున్న వారికి విద్యార్థులు, ట్రాఫిక్ సిబ్బంది పువ్వులు అందజేసి, అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఆర్ఎస్సై రమేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

పనులు ప్రారంభించి మాట్లాడుతున్న కార్పొరేటర్ వేముల శ్రీనివాస్

కంచరకుంటలో రోడ్డు పనులు ప్రారంభం

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 9 : గ్రేటర్ 7వ డివిజన్ అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నదని కార్పొరేటర్ వేముల శ్రీనివాస్ అన్నారు. డివిజన్‌లోని కంచరకుంటలో రోడ్డు పనులకు ఆయన శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లోని ప్రజల కోసం రూ.కోట్లు వెచ్చించి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. రూ.65 లక్షలతో సెయింట్ పాల్ స్కూల్ వద్ద నూతనంగా రోడ్డు నిర్మిస్తున్నట్లు చెప్పారు. 10 రోజుల్లో రోడ్డు పనులు పూర్తిచేయాలని ఏఈని ఆదేశించారు. కార్యక్రమంలో ఆనంద్, నిర్మల, రాజశేఖర్, నర్సింగ్, రాజ్‌కుమార్, సుదర్శన్, విజయ, రమాదేవి, రమ, పద్మ, ఫయాజ్, సలీం, చోటు, జలీల్ పాల్గొన్నారు.

ఎస్సార్‌లో ప్రాజెక్ట్ ఎక్స్‌పో-23

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అతిథులు

హసన్‌పర్తి, డిసెంబర్ 9 : అనంతసాగర్‌లోని ఎస్సార్ యూనివర్సిటీలో ప్రాజెక్ట్ ఎక్స్‌పో-23ని నిర్వహించారు. కార్యక్రమానికి సీఈవో ఫౌండర్, మస్ట్ రీసెర్చ్ జయ్ ముస్తఫీ హాజరై విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్ట్‌లను పరిశీలించి, ఉత్తమమైన మొదటి మూడు ప్రాజెక్ట్‌లకు గుర్తింపు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి విభాగం డీన్ సయ్యద్‌ముస్తక్ అహ్మద్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల వినూత్న ఆలోచనలకు నాంది అవుతాయన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ అర్చనా రెడ్డి, డీన్ మహేశ్, సలాఉద్దీన్ పాల్గొన్నారు. అలాగే, యూనివర్సిటీలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు హ్యాకథాన్ పరీక్షలు నిర్వహించినట్లు వీసీ దీపక్‌గార్గ్ తెలిపారు. ఎనమిది గంటల పాటు సాగిన మూడో హ్యాకథాన్‌లో సుమారు 1900 మంది విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన కనబరిచినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఎస్సీ విభాధిపతి డాక్టర్ శశికళ, డాక్టర్ సురేశ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు లేగ దూడల పంపిణీ

వర్ధన్నపేట, డిసెంబర్ 9 : మండలంలోని రామవరంలోని పది నిరుపేద రైతు కుటుంబాలకు స్థానిక మహానంది గోశాల నేతృత్వంలో శనివారం ఉచితంగా లేగ దూడలను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు మహేశ్ అగర్వాల్ హాజరై పశు పోషణ వల్ల కలిగే లాభాలను వివరించారు. కార్యక్రమంలో తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాడిపల్లి రాజేశ్వర్‌రావు, కార్యాలయ సూపరింటెండెంట్ దుర్గం రోజారాణి, మహానంది గోశాల ప్రతినిధులు యాకూబ్‌నాయక్, రామచంద్రునాయక్ పాల్గొన్నారు.